www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా /శ్రీ సత్యసాయి జిల్లా

# వేసవి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు నీరుగంటి చంద్రశేఖర్




**సోమందేపల్లి,మార్చ్26.అక్షర టైమ్స్:** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు టీడీపీ హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో పెద్దమ్మ దేవాలయం, పంచాయతీ కార్యాలయం, కొత్తపల్లి క్రాస్ లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ ఎండ వేడిమికి ప్రజలు, ప్రయాణికులు దాహం తో ఇబ్బంది పడుతున్నారని వారి దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పనులపై మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు చలివేంద్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీఓ ప్రేమ్ కుమార్ మండల కన్వీనర్ వెంకటేష్, హిందూపురం పార్లమెంట్ తెదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, మాజీ కన్వీనర్ సిద్దలింగప్ప, పట్టణ అధ్యక్షులు వడ్డే సురేష్ ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు కిష్టప్ప, ఉప్పర బాబయ్య, కార్యదర్శి జయరాం, మేస్త్రి శ్యామన్న తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్రర్ కుటుంబంతో పరిటాల కుటుంబం ఆత్మీయ కలయిక

- సంతోషం.. ఉద్వేగభరితమైన పలుకరింపులు
- ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ పై ఇరువురిలో కనిపించిన ఆనందం
- సేవా యజ్ఞానికి అడ్డంకులు తొలగింపుపై ఫెర్రర్ కుటుంబం కృతజ్ఞతలు
- మీ సేవలు మరింత విస్తృతం కావాలని పరిటాల సునీత, శ్రీరామ్ ఆకాంక్ష





**రాప్తాడు/రూరల్,మార్చి26.అక్షర టైమ్స్:** ఉద్వేగభరితమైన వాతావరణంలో ఆర్డీటీ వ్యవస్థాపకులైన ఫెర్రర్ కుటుంబంతో పరిటాల కుటుంబసభ్యుల ఆత్మీయ కలయిక సాగింది. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కు అనుమతులిచ్చిన నేపథ్యంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఫెర్రర్ కుటుంబాన్ని కలిశారు. అనంతపురంలోని వారి నివాసానికి వెళ్లగా.. అన్నే ఫెర్రర్ తో పాటు విశాల ఫెర్రర్ వారిని ఆహ్వానించి మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఎమ్మెల్యే సునీతను అన్నే ఫెర్రర్, విశాల ఫెర్రర్ ఆలింగనం చేసుకుని తమ సంతోషాన్ని పంచుకున్నారు. గత కొన్ని రోజులుగా ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ ఆగిపోవడంతో సేవా కార్యక్రమాలకు ఇబ్బందులు తలెత్తుతాయన్న ఆందోళన అందరిలో నెలకొంది. దాదాపు ఐదున్నర దశాబ్దాలుగా జిల్లాతో అవినాభావ సంబంధం కల్గిన అన్నేఫెర్రర్ కూడా ఈ విషయంలో ఆందోళన చెందారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ తో పాటు జిల్లాలోని కూటమి ప్రజాప్రతినిధులంతా ఢిల్లీ స్థాయిలో చేసిన కృషి ఫలితంగా ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ ఆనందాన్ని ఫెర్రర్ కుటుంబంతో పంచుకునేందుకు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ ఫెర్రర్ కుటుంబాన్ని కలిశారు. గత ఏడాదిగా జరిగిన పరిణామాలన్నింటినీ వారు చర్చించుకున్నారు. ఈ సందర్భంలో అన్నేఫెర్రర్ కొంత ఉద్వేగానికి గురయ్యారు. ఈ జిల్లా తమ కుటుంబం లాంటిదని.. ఇక్కడ సేవా కార్యక్రమాలు ఎప్పటికీ నిరాటంకంగా కొనసాగించాలన్నది ఫాదర్ ఫెర్రర్ ఆశయమని అన్నారు. ఐదున్నర దశాబ్దాలుగా సాగిన ప్రయాణం అలాగే గత ఏడాదిగా నెలకొన్న సంక్షోభాన్ని అన్నేఫెర్రర్ తో పాటు విశాల ఫెర్రర్.. సునీత, శ్రీరామ్ తో పంచుకున్నారు. జిల్లాలో అందరి కృషితోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ చొరవతో ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయిందని వారు అన్నారు. పేరు పేరునా మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. అనంతరం వారు ఇరువురికి ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ గత కొన్ని దశాబ్దాలుగా అందిస్తున్న సేవాకార్యక్రమాలు వెలకట్టలేనివన్నారు. వ్యక్తిగతంగా తమ నియోజకవర్గాల్లో ఎలాంటి సాయం కావాలన్నా అప్పట్లో ఫాదర్ ఫెర్రర్ ఆ తర్వాత మాంచో, విశాల ఫెర్రర్లు వెంటనే స్పందించే వారన్నారు. ఆ కుటుంబంతో మాకున్న అనుబంధం చాలా ప్రత్యేకమన్నారు. ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ ఆలస్యమైన సమయంలో తమకు కూడా ఆందోళన ఉండేదని.. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చొరవతో అది సాధ్యమైందన్నారు. ప్రధాని మోదీతో పాటు హోం మంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఆర్డీటీ సేవల్ని మరింత విస్తృతం చేసే దిశగా ఇక నుంచి అడుగులు పడాలని వారు ఆకాంక్షించారు.

# మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరం నియోజకవర్గంలో తాగునీటి పనులకు అనుమతులు

- మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక కృషితో ధర్మవరానికి రూ.421 లక్షల తాగునీటి ప్రాజెక్టులు
- ధర్మవరం నియోజకవర్గంలోనీ పలు గ్రామాల్లో నీటి సరఫరా పనులకు ?421.11 లక్షల మంజూరు
- మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రిలో నీటి ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు



**ధర్మవరం,మార్చి26.అక్షర టైమ్స్:** రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం (గ్రా=ఢ=ణ – =ఔ.××) ద్వారా ధర్మవరం నియోజకవర్గంలోని పలు గ్రామాలకు తాగునీటి సరఫరా పనులకు పరిపాలన అనుమతులు మంజూరైనట్లు గురువారం మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ పనులు మొత్తం రూ.421.11 లక్షల వ్యయంతో అమలు చేయనున్నట్లు వివరించింది. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ, నిరంతర పర్యవేక్షణ, ప్రభుత్వంతో సమన్వయం వల్లే ఈ పనులు సాధ్యమైనట్లు మంత్రి కార్యాలయం వెల్లడించింది. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి శుద్ధమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో మంత్రి గారు కృషి చేస్తున్నట్లు తెలిపింది. బత్తలపల్లి మండలం కటంకుంట గ్రామానికి రూ.7.08 లక్షలు, పాత్యాపురం గ్రామానికి రూ.8.40 లక్షలు, ముదిగుబ్బ మండలం ఉప్పలపాడు మరియు పరిసర 17 హాబిటేషన్లకు రూ.274.74 లక్షలు, తిమ్మనాయనపాలెం గ్రామానికి రూ.50.70 లక్షలు, తాడిమర్రి మండలం నిడిగళ్ళు గ్రామానికి ?46.14 లక్షలు, భీమ్రాయుని పేట గ్రామానికి రూ.34.05 లక్షలు మంజూరు చేసినట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి శుద్ధమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో మంత్రి సత్య కుమార్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారు. గతంలో ఉన్న నీటి కొరత సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారాలు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. ఈ పనుల అమలు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి వచ్చి ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడనున్నాయని మంత్రి కార్యాలయం వివరించింది. ధర్మవరం అభివృద్ధి దిశగా మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు కొనసాగనున్నట్లు మంత్రి కార్యాలయం స్పష్టం చేసింది.

# ఆకస్మితంగా ఎంపీడీవో ఆఫీస్ ని తనిఖీ చేసిన జడ్పీ సీఈవో డిప్యూటీ సీఈవో

- హాలుకూరు పంచాయతీని పనులు పరిశీలన
- హేంజెరు సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న సీఈవో డిప్యూటీ సీఈవో





**అమరాపురం,మార్చి26.అక్షర టైమ్స్:** మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో శివశంకర్ ,డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య మండల్ ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమరాపురం మండల పరిధిలోని నీలకంఠాపురం శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి గురించి దాదాపుగా 6 నెలల నుండి గ్రామాలలో శ్రీరామ్ రెడ్డి త్రాగునీరు ప్రజలకు అందడం లేదని ఈ సందర్భంగా పాత్రికేయులు తెలియజేశారు. ఈ శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి వాటర్ కళ్యాణ్ దుర్గం నుంచి నేరుగా అమరాపురం స్టోరీ హిందూపురం ప్రాంతానికి వెళు తుందని మండల పరిధిలోని 33 గ్రామాలకు ఏ గ్రామానికి కానీ ఒక చుక్క నీరు రావడంలేదని ఈ సందర్భంగా పాత్రకేయులు జిల్లా పరిషత్ సీఈఓ దృష్టికి తెలియజేశారు, మండల కేంద్రంలోని చెత్తా సేకరణ కేంద్రాలలో 11 అందులో హేమావతి పంచాయతీలో చెత్తా సేకరణ కేంద్రం ఒక్కటి మాత్రమే పనిచేస్తుందని తెలిపారు. సీఈఓ డిప్యూటీ ఎంపీడీవోను ఆదేశిస్తూ వారం పది రోజుల్లో చెత్త సేకరణ కేంద్రాలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజనానికి మెరుగైన వసతులు కల్పించాలని ఈ సందర్భంగా ఎంపీడీవో రామారావుని కోరారు.అలుకూరు గ్రామాలలో ఏఏ వసతులు అవసరమో వాటన్నింటినీ సిద్ధం చేసి మంజూరు చేయడానికి పంపించాలని ఎంపీడీవోను ఆదేశించారు. హ లుకూరు గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, వాటర్ ప్లాంట్, విద్యుత్ దీపాలు, అంగన్వాడీ భవనాలు, పంచాయతీ కార్యాలయంలో ఉన్నటువంటి ట్రాక్టర్లను సచివాలయం కార్యాలయాల ముందు ఉంచాలని డిప్యూటీ ఎంపీడీవోను ఆదేశించారు. అంబాసిడర్లకు, నైపుణ్యాలను నేర్పించి, అదనంగా వారికిచ్చే వేతనం కంటే అదనంగా 2000 రూపాయలు ఇస్తే వారి ట్రాక్టర్ డ్రైవర్లుగా ఉపయోగించుకోవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. హలుకురు గ్రామానికి ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో హలుకూరు గ్రామపంచాయతీకి కావలసిన నిధులను సిద్ధం చేసి పంపించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ రామారావు , డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ ను ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మనోహర్ , పంచాయతీరాజ్ ఏఈ పవన్ , ఆర్డబ్ల్యూఎస్ రఘు కోరారు. మరియు హేమావతి సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి, ఆలయ అర్చకులు వారిని ప్రత్యేకంగా ఆహ్వానించి మహా మంగళహారతి తీర్థ ప్రసాదాన్ని అందించి పూల శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రధాన అర్చకులు శివకుమార్ స్వామి, ఎంపీపీ ఈరన్న,కమిటీ చైర్మన్ కరేగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రి పట్టణానికి మహర్దశ

- పర్యాటక వలయంగా మొదటి అడుగు
- 250 కోట్లతో ప్రాథమిక నివేదిక



**తాడిపత్రి,మార్చి26.అక్షర టైమ్స్:** తాడిపత్రి(టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమ)పట్టణానికి మహర్దశ పట్టనుంది. పర్యాటక వలయంగా మొదటి అడుగు పడింది. రూ.250 కోట్లతో ప్రాథమిక నివేదిక ను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి గురువారం చరిత్రకారుడు పర్యాటక నిపుణుడు మైనా స్వామితో కలిసి చింతల వెంకటరమణ స్వామి దేవాలయాన్ని సందర్శించారు. రూ.250 కోట్లతో సిద్ధం చేసిన ప్రాథమిక నివేదికను స్వామివారి పాదాల చెంత పెట్టి ప్రత్యేకత నిర్వహించారు. మైనస్ వాళ్ళు మాట్లాడుతూ తాడిపత్రి పట్టణం ఆలయ పర్యాటక వలయంగా అమలు జరిగిన తర్వాత పట్టణ రూపురేఖలు మారిపోతాయన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి సైతం శరవేగంగా జరుగుతుందని అభివర్ణించారు. తాడిపత్రి అభివృద్ధి పట్ల ఇంత కృత నిశ్చయంతో పనిచేస్తున్న జెసి ప్రభాకర్ రెడ్డి దొరకడం స్థానిక ప్రజల అదృష్టం అన్నారు. అభివృద్ధిలో భాగంగా బుగ్గ రామలింగేశ్వర ఆలయం వద్ద సౌండ్ లైట్ షో, చింతల వెంకటరమణ స్వామి దేవాలయం వద్ద లేజర్ షో, పురావస్తు శాఖ ప్రదర్శనశాల, ధార్మిక మందిరం తోపాటు పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం కోసం ఈ నివేదిక తయారైందని వివరించారు. నివేదిక తయారు చేయడానికి అవకాశం కల్పించిన ప్రభాకర్ రెడ్డికి ఎమ్మెల్యే అశ్విత్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చంద్రమోహన్ చరిత్ర పరిశోధకుడు పెనుగొండ శ్రీధర్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# జంబులబండలో విద్యార్థి థాన్విక్ పుట్టినరోజు వేడుకలు


- ఉపాధ్యాయుల ప్రేరణాత్మక సందేశం విద్యార్థులకు ఉత్సాహం
- గుడిబండ మండలంలో జడ్పిహెచ్ఎస్ జంబులబండ గర్వకారణం



**గుడిబండ,మార్చి26.అక్షర టైమ్స్:** గుడిబండ మండలం పరిధిలోని జంబులబండ గ్రామపంచాయతీలో గురువారం విద్యార్థి ఎస్. థాన్విక్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల వాతావరణం ఆనందభరితంగా మారింది. ఉపాధ్యాయులు, సిబ్బంది, సహ విద్యార్థులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ -- "అభిరుచితో, కఠోర శ్రమతో మీ కలలను సాకారం చేసుకోండి. మీ అంకితభావం మమ్మందరినీ ప్రేరేపిస్తుంది. శ్రద్ధగా చదవండి, జిజ్ఞాసతో ఉండండి మరియు మిమ్మల్ని మీరు నమ్మండి. మనమందరం కలిసి జడ్పిహెచ్ఎస్ జంబులబండకు గర్వకారణంగా నిలుద్దాం! మీ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంది" అని పేర్కొన్నారు. గ్రామస్థులు, సహ విద్యార్థులు థాన్విక్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రతిభతో పాఠశాల పేరు మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

# వడ్డేరలకు ఉపాధి బాటలు మైనింగ్ లీజులతో మారనున్న దశా దిశ

- ప్రభుత్వ నిర్ణయంపై సీఎం,లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపిన వల్లిపి శ్రీనివాసులు



**కొత్తచెరువు,మార్చి26.అక్షర టైమ్స్:** వడ్డేర సామాజిక వర్గానికి కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వడ్డేర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయించేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంతో వడ్డేర వర్గంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న డిమాండ్ నెరవేరడంతో వడ్డేరల జీవితాల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.యువనేత నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇచ్చిన మాటకు కట్టుబడి వ్యవహరించడం ద్వారా ఆయన మరోసారి విశ్వసనీయ నాయకుడిగా నిలిచారని వడ్డెరలు పేర్కొంటున్నారు.ఈ సందర్భంగా వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులు మాట్లాడుతూ, "వడ్డేరల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకం. మైనింగ్ లీజుల కేటాయింపుతో మా వర్గం ఆర్థికంగా బలపడుతుంది. యువతకు ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయి" అని తెలిపారు.అదేవిధంగా ఈ నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కి వడ్డేర సామాజిక వర్గం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# తెరుచుకొని ఎంపీడీవో కార్యాలయం

- కటారుపల్లి స్వర్ణ గ్రామాలయం సిబ్బంది నిర్లక్ష్యం తెరుచుకొని కార్యాలయాలు




**గాండ్లపెంట,మార్చి26.అక్షర టైమ్స్:** మండలంలోని మండల పరిషత్ కార్యాలయం కటారుపల్లి స్వర్ణ గ్రామాలయంలో అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కార్యాలయాలు పనివేళల సమయం అవుతున్న తాళాలు తెలుసుకోలేదు ఉదయం 10 గంటలకు తెచ్చుకోవాల్సిన కార్యాలయాలు 10:30 అవుతున్న వేసిన తాళాలు తెలుసుకోలేదు కార్యాలయంలో దాదాపు పది మంది అధికారులు సిబ్బంది ఉన్న ఒక్కరు కూడా హాజరు కాలేదు 10:30 దాటిన తరువాత సగం సిబ్బంది మాత్రమే హాజరయ్యారు వివిధ పనులపై వచ్చిన లబ్ధిదారులు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొద్ది సిబ్బంది సమయానికి హాజరు కారని రోజు గంటల తరబడి ఆలస్యంగా వస్తారని గ్రామస్తులు తెలిపారు ఈ విషయంపై ఎంపీడీవో రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా పలుమార్లు చేసిన సిబ్బంది ఆలస్యంగా హాజరవుతున్నారనే ఫిర్యాదు వస్తున్నాయన్నారు పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు

## ధర్మవరం మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి బాధ్యతల స్వీకరణ

- శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య



**ధర్మవరం,మార్చి26.అక్షర టైమ్స్:** ధర్మవరం మున్సిపాలిటీకి ప్రత్యేక అధికారిగా ఆర్డీవో గా విధులు నిర్వర్తిస్తున్న సూర్యనారాయణ రెడ్డి పదవీ బాధ్యతలను స్వీకరించారు.మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య ప్రత్యేక అధికారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వము, కలెక్టర్ ఆదేశాల మేరకు తాను బాధ్యతలను స్వీకరించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. తన విధులను బాధ్యతగా నిర్వర్తిస్తానని, పురపాలక ప్రజలకు న్యాయం చేకూర్చుతారని తెలిపారు. పట్టణములో రోజువారి చెత్త సేకరణ, డంపింగ్ యార్డుల నిర్వహణ, శుభ్రతపై ప్రత్యేక డ్రైవరు నిర్వహిస్తానని, ప్రతివాటుకు సమయానికి తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. మురుగునీటి కాలువల శుభ్రపరిచే పనులు వేగవంతం చేసి నీరు నిల్వ సమస్యలను నివారిస్తానని తెలిపారు. మరమ్మతుకు నోచుకోని రోడ్లను మరమ్మత్తులు చేయించి వీధి దీపాలు నిర్వహణ అవసరమైన చోట్ల కొత్త వసతులను ఏర్పాటు చేస్తా నని తెలిపారు. ఆస్తి పన్ను, నీటి పన్నులను సమర్థవంతంగా నిర్వహించి మున్సిపాలిటీకి ఆర్థిక స్థితిని మెరుగుపరుచుటకు కృషి చేస్తానని తెలిపారు. ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ద్వారా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తానని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకొని పట్టణ ప్రణాళికను కాపాడుతారని తెలిపారు. పట్టణ పరిశుభ్రతపెట్ల దృష్టి ప్రత్యేకంగా పెడతానని తెలిపారు. ఆన్లైన్ సేవలను బలోపితం చేసి ప్రజలకు సులభంగా సేవలు అందేలా చేస్తానని తెలిపారు. అన్ని విభాగాల అధికారులతో సమన్వయంగా ఉంటూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తానని తెలిపారు.

## తుంపర్తి కాలనీ ప్రజల మౌలిక వసతులపై పరిశీలించిన ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి



**ధర్మవరం,మార్చి26.అక్షర టైమ్స్:** మండల పరిధిలోని తుంపర్తి కాలనీ ప్రజల మౌలిక వసతులపై జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు ఆర్డిఓ సూర్యనారాయణ రెడ్డి తో పాటు తాసిల్దార్ సురేష్ బాబు తుంపర్తి కాలనీకి వెళ్లారు. గత రెండు రోజుల కిందట ఆర్ఎస్పీ రాష్ట్ర నాయకుడు మందుల నరేంద్ర పట్టణంలోని మార్కెట్ యార్డ్ గోడౌన్లో జిల్లా కలెక్టర్ వచ్చినప్పుడు తుంపర్తి ప్రజల సమస్యలను వివరించడం జరిగిందని, అందుకనే కలెక్టర్ ఆదేశాల మేరకు రావడం జరిగిందని అధికారులు తెలిపారు. అనంతరం ఆర్ఎస్పీ రాష్ట్ర నాయకుడు మంజుల నరేంద్ర ప్రజల మౌలిక వసతులపై వినతి పత్రాన్ని అందజేశారు. నరేంద్ర మాట్లాడుతూ పట్టణానికి సమీపంలోని తుంపర్తి కాలనీలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర మౌలిక వసతులు లేక ప్రాథమిక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కాలనీలో 1300 మంది కుటుంబాలు నివసిస్తున్నాయని, వసతులు లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, అంగన్వాడి కేంద్ర, ప్రభుత్వ రేషన్ షాపులు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగిందని తెలిపారు. అనంతరం అధికారులు అక్కడ ఉన్నటువంటి సమస్యలపై పరిశీలించి త్వరగా జిల్లా కలెక్టర్కు నివేదిక పంపి సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుంపర్తి కాలనీలో గల శ్రీనివాసులు, బాబు నాయక్, రంగస్వామి, సురేషు, ఓం నాతు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరతకు ప్రత్యామ్నాయంగా ఇండక్షన్ స్టౌవ్ ను వాడండి

- విద్యుత్ స్టవ్ వినియోగం పై అవగాహన కార్యక్రమం




**హిందూపురం,మార్చి26.అక్షర టైమ్స్:** ప్రస్తుత యుద్ధ వాతావరణం లో ఏర్పడిన గ్యాస్ కొరతను అధికమించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇండెక్స్ స్టవ్ లను ప్రజలు అలవాటు చేసుకోవాలని అందుకు ఇండెక్స్ స్టవ్ ల వినియోగం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఇండక్షన్ స్టవ్ మేళా కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శిలు వీరయ్య, బాలాజీ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ తదితరులు పాల్గొని అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం గ్యాస్ కొరత మెల్ల మెల్లగా ఇబ్బందిగా మారుతున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఇండక్షన్ స్టవ్ ను వాడుకలోకి తీసుకురావాలని అందుకు ప్రజలు అవసరాలకు అనుగుణంగా అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. గతంలో వంట చెరుకుతో అవసరాలు తీరేవని క్రమం క్రమంగా గ్యాస్ వాడకంతో ప్రజలకు గ్యాస్ వాడకం బాగా అలవాటైపోయిందని ఇలాంటి నేపథ్యంలోనే భవిష్యత్తులో గ్యాస్ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకే ప్రత్యామ్నాయంగా ఇండక్షన్ స్టవ్ లను వాడడానికి ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. అనంతరం కొంతమందికి ఇండెక్స్ స్టవ్ లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మోయినుద్దీన్ సి ఎస్ డి టి హారతి మాజీ కౌన్సిలర్ సతీష్ కుమార్ డీలర్ల సంఘం నాయకులు బాబు రెడ్డి గోపాల్ రెడ్డి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్ పట్టణంలో పర్యటించిన మునిసిపల్ కమిషనర్ లక్ష్మీదేవి



**గుంతకల్,మార్చ్26.అక్షర టైమ్స్:**-(ప్రతినిధి గుమ్మనూరు హరి) గుంతకల్ పట్టణం పురపాలక సంఘం 34వ వార్డ్ గల పోటర్ లైన్ ఏరియా నందు గల మోడల్ స్కూల్ నిర్వాహకులకు ప్రాపర్టీ టాక్స్ డ్యూస్ ను కట్టాలని సూచించారు. అలాగే మొత్తం గుంతకల్ ఏరియా నందు వార్డులో గానీ మున్సిపాలిటీ కాంప్లెక్స్ గాని కూరగాయలు మార్కెట్ ఏరియాలో గాని ప్రాపర్టీ టాక్స్ డ్యూస్ ను కట్టాలని సూచించిన మునిసిపల్ కమిషనర్ లక్ష్మీదేవి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆస్తికోసం బాలుడిని కిరాతకంగా హతమార్చిన సొంత బావ





**యాడికి,మార్చి26.అక్షర టైమ్స్:** ఆస్తికోసం 7 ఏళ్ల బాలుడిని సొంత బావ కిరాతకంగా హతమార్చిన సంఘటన మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల మేరకు మండల పరిధిలోని కోన ఉప్పలపాడు గ్రామానికి చెందిన బోయ గోవిందు, లక్ష్మీకాంతమ్మ దంపతుల కుమారుడు హేమ చంద్ర (7) బుధవారం కిడ్నాప్కు గురయ్యాడు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా గురువారం యాడికి మండలం పరిధిలోని కుందనకోట గ్రామ సమీప అటవీ ప్రాంతంలో బాలుడి మృతదేహం కనుగొన్నారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, తల్లిదండ్రుల సమక్షంలో పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రికి తరలించారు.పోలీసుల ప్రాథమిక విచారణ ఆస్తికోసం సొంత బావ నే ఈ దారుణానికి పాల్పడినట్లు వెలుగులోకి వచ్చింది. మృతుడి సొంత బావ, నిట్టూరు గ్రామానికి చెందిన సర్వేశ్ బాలుడిని కిడ్నాప్ చేసి గొంతుకు తాడు బిగించి హత్య చేసి అనంతరం అటవీ ప్రాంతంలో పడేసినట్లు నిందితుడు తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు.ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా భారీ బైక్ ర్యాలీని జయప్రదం చేద్దాం

- చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్తు అందించిన కూటమి ప్రభుత్వంకు ఏప్రిల్ 7న కృతజ్ఞతాభివందనాలు తెలుపుతున్న చేనేతలు
- ఆర్డిటి సంస్థను కాపాడిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు
- అనంతపురం జిల్లా చేనేత కులాల ఐక్యవేదిక నేతలు




**అనంతపురం,మార్చ్26.అక్షర టైమ్స్:** శ్రీరామనవమి సందర్భంగా అనంతపురం నగరంలో జరిగే భారీ బైక్ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేద్దామని అనంతపురం జిల్లా చేనేత కులాల ఐక్యవేదిక పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మొదటి రోడ్డు దేవాంగ కళ్యాణ మండపం నందు అనంతపురం జిల్లా చేనేత కులాల ఐక్యవేదిక సభ్యులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా చేనేత కులాల ఐక్యవేదిక అధ్యక్షులు ఆర్ మహదేవ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు, గౌరవ అధ్యక్షులు ఏవి రమణ, అంపాపతి కృష్ణమూర్తిలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నేతన్న జీవితాలలో వెలుగులు నింపడానికి హ్యాండ్లూమ్ కు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును, మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తును ఏప్రిల్ ఒకటో తారీకు నుండి అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్, చేనేత జౌళి శాఖ మాత్యులు సబితా తదితరులకు ఏప్రిల్ 7న మంగళవారం నాడు స్థానిక క్లాక్ టవర్ వద్ద పెద్ద ఎత్తున కృతజ్ఞతాభివందనాలు తెలియజేసే టువంటి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లాలో ఉన్న చేనేత కుటుంబాల సభ్యులందరూ పాల్గొని కూటమి ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలియజేద్దామని పిలుపునిచ్చారు. జిల్లాలో హ్యాండ్లూమ్ మగ్గాలు 5621 మగ్గాలకు ఉచిత విద్యుత్తు నందబోతోందని, మరమగ్గాలు 100 దాకా నేతన్నలకు ఉచిత విద్యుత్తు నేతన్నలు అర్హత సాధించాలని జిల్లా చేనేత,జౌళి శాఖ అధికారులు తెలిపారన్నారు అన్నారు. మరింతమంది సాయం పొందుటకు జిల్లా అధికారులు చొరవ చూపాలని కోరారు. రాష్ట్రంలో మంచి ప్రభుత్వం, మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వంకు బాసటగా అనంతపురం జిల్లా చేనేత కులాల ఐక్యవేదిక నిలుస్తుందని వారు తెలిపారు. ఆర్డిటి సంస్థకు విదేశీ నిధులు రావడానికి సహకరించిన కృషిచేసిన నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కులాల ఐక్యవేదిక నాయకులు బోనాల మారుతి ప్రసాద్, మహేశుల చంద్రశేఖర్,బండి శ్రీనివాసులు, నిమ్మల సదాశివ, గుంటుముక్కల సాయి ప్రసాద్ పామిశెట్టి నాగరాజు, దేవరకొండ నరసింహులు, గోరంట్ల చలపతి, లింగం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ఏజెన్సీ ఆఫీస్ దగ్గర కనీసం నీడ,చలివేంద్రమైనా ఏర్పాటు చేయండి

- ఎండల స్యాఖము కన్నా పొయ్యి స్యాఖము మిన్న
- గ్యాస్ కొరత కూటమి ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం








**పామిడి,మార్చి26.అక్షర టైమ్స్:** స్థానిక పామిడి పట్టణంలో గల బీసీసీ రోడ్డులోని రుచిత గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద బారులు తీరిన వినియోగదారుల పోరాటం యుద్ధరంగాన్ని తలపిస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీపం పథకం కింద మంజూరు చేసిన గృహ నివాసాల గ్యాస్ ను వాణిజ్యపరమైన హోటల్లకు బ్లాక్ లో అమ్ముకుంటున్న ఈ దుస్థితి ఏర్పడిందని వినియోగదారులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. సాధారణంగా సిలిండర్ ధర 940 నుంచి 970 వరకు ఉండే డొమెస్టిక్ సిలిండర్ గ్యాస్ ఉగాది రంజాన్ శ్రీరామనవమి ముఖ్యమైన పండుగలు రావడంతో బ్లాకులో 2000 రూపాయలు పలుకుతూ ఉన్నదని ప్రజలు వాపోతున్నారు.ప్రజలు వాపోవుతున్నారు. ఆన్లైన్లో గ్యాస్ బుక్ చేస్తే దాదాపు 20 రోజులు గడువిస్తూన్నది ఆ తర్వాత గ్యాస్ ఏజెన్సీ ఆఫీసులో విచారించే ఇక్కడకు మీరు రావలసిన పనిలేదని ఓటిపి వస్తుంది అప్పుడు రాపోండని సమాధానం ఇస్తున్నారు. ఆ ఓటిపి కూడా వారం రోజులైనా రాలేదని వినియోగదారులు ఆక్రోశంను వ్యక్తపరుస్తున్నారు. మరోవైపు సిలిండర్ అందుబాటులో లేకపోవడంతో హోటల్ల యజమానులు డొమెస్టిక్ సిలిండర్లను వాడల్స్ వస్తా వున్నది. గ్యాస్ బుకింగ్ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతో కంపెనీలు కొత్త నిబంధనలు విధించడం వల్ల వినియోగదారులు మరింత ఇబ్బందులు పాలవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉందని సమాచారం. మధ్యవర్తులు గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున సిలిండర్లు సేకరించి డీలర్లతో కుమ్మక్కై అధిక ధరలకు విక్రయిస్తున్నందున మార్కెట్లో మరింత డిమాండ్ పెరిగింది సామాన్య వినియోగదారులకు గ్యాస్ చిక్కని పరిస్థితి ఏర్పడింది. దీనిపైన స్థానిక రెవెన్యూశాఖ తోపాటు పోలీసులు ప్రజాసంఘాలు, నిఘా బృందాలు తనిఖీలను ముమ్మరం చేస్తూ బ్లాక్ మార్కెట్ ను అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు వ్యక్తపరుస్తున్నారు. సంబంధిత అధికారులు కనీసం గ్యాస్ ఏజెన్సీ ఆఫీస్ దగ్గర నీడ కొరకై షామీనా ఏర్పాటు చేయాలని, దాహార్తికి చలివేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలని, లేకుంటే వినియోగదారులు వడదెబ్బకు బలి అవుతారని వాపోతున్నారు. ఎండల వేడికన్నా కట్టెలపొయ్యి వేడి ఎంతో మిన్నని వినియోగదారులు వ్యక్తపరుస్తున్నారు.కేంద్రరాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక చర్యలు లేకనే ఈదుస్థితి ఏర్పడిందని, వామపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయి. ప్రభుత్వాల చేతగానితనంతో తిరిగి పాతకాలపు కట్టెల పొయ్యిలు సంభవిస్తున్నాయని,అఖిలపక్షాల పార్టీలు,ప్రజలు,ప్రజాసంఘాలు, మహిళాసంఘాలు విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నాయి. సంబంధిత అధికారులు గ్యాస్ ఏజెన్సీ దగ్గర వినియోగదారులకు కనీస వసతులు కల్పించాలని,ప్రధానమైన ఈ సమస్యను త్వరగా పరిష్కరించడం ప్రభుత్వాల మనుగడకు మంచిదని విశ్లేషకులు మేధావులు పేర్కొంటున్నారు.

## నియోజకవర్గంలో బొగ్గుల బట్టీల అక్రమ దందా ను అరికట్టండి : చిందనూరు నాగరాజు





**రాయదుర్గం,మార్చ్26.అక్షర టైమ్స్:** గతంలోనే బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోనల్ కన్వీనర్ చందనూరు నాగరాజు గతంలో దీనిపై స్పందించి పోరాటం చేస్తూనే ఉన్నా మరియు యధావిధిగా సాగుతున్న ఈ దందాపై ప్రజలు మరియు బహుజన్ సమాజ్ పార్టీ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు, దీని వెనుక అధికారుల హస్తం ఉందా లేక అధికార పార్టీ నాయకుల అస్తముందా ఇతర పార్టీ నాయకుల ప్రమేయం ఉందా అనే విషయంపై ప్రజలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు.రాయదుర్గం మండలం వేపరాల, కనేకల్లు మండలం లచ్చుమేరీ గ్రామ సమీపంలో అక్రమ బొగ్గుబట్టీలు బాగా పెరిగిపోతున్నాయి. పర్యావరణానికి తీవ్రము ముప్పు వాటిల్లుతుంది. స్థానికులు శ్వాస సంబంధ రోగాల బారిన పడుతున్నారు. అక్రమార్కులు అటవీ శాఖ అధికారుల కళ్ళుగప్పి చేస్తున్నారా అధికారుల ప్రోత్సాహం చేస్తున్నారా?ప్రభుత్వ ఆదాయానికి గండి కోట్టి కోట్లకు పొడగలు ఎక్కుతున్నారు. వేపరాల గ్రామంలో బొగ్గుల బట్టీల నిర్వాహకు లు అనుమతులు తీసుకున్న కీలాన్స్ తో పాటు అన్నదికారికంగా పెద్ద ఎత్తున ఓపెన్ బట్టి లలో బొగ్గులు కాలుస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడు. గ్రామంలో విపరీతమైన కాలుష్యం ఏర్పడుతోంది. అధిక లోడుతో ట్రాక్టర్లలో కలప తరలించడం ప్రమాదకరంగా ఉన్నప్పటికీ సంబంధిత రవాణాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. బట్టీలలో కార్మికులకు కనీస సదుపాయాలు కల్పించకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు. బాల బాలికలు చదువుకు దూరం అవుతున్నారు. పని చేసే చోట మహిళా కార్మికులకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా బట్టీల నిర్వాహకులు సౌకర్యాలను విస్మరించారు. వేపరాల లచ్చుమేరీ గ్రామాల్లో అనధికారిక బొగ్గుల బట్టీల నుంచి తయారవుతున్న కోట్ల రూపాయల విలువ చేసే నల్లబంగారం రాత్రికి రాత్రి పక్క రాష్ట్రాలకు తరలిపోతోంది. అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ, అక్రమంగా స్థానిక పోలీస్ అధికారులు చర్యలు తీసుకుని బొగ్గుల మాఫియాను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పట్టించుకోవటం లేదు.పర్యావరణ, రెవిన్యూ, శాఖ మరియు స్థానిక పోలీస్ వారు అధికారులు దృష్టి లేకుండా నడుస్తున్నాయా,వారి అండదండలతో నడుస్తున్నాయా రాత్రులు నడుస్తున్న అక్రమ బట్టీలు పై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ సమీపంలో గత కొద్ది నెలలుగా బొగ్గుల బట్టీలు బాగా పెరుగుతున్నాయి. రాత్రి సమయంలో రహస్యంగా నిప్పు పెట్టి అడవి కల్పన కాల్చి బొగ్గులు తయారు ప్రస్తుతం ఈ ప్రాంతాలలో పదుల సంఖ్యలో పట్టీలు నిర్వర్తిస్తున్నారు. ఒక బట్టి నుంచి 100 క్వింటాళ్ల బొగ్గు తయారవుతుంది. ముడి సరుకు అడవి నుంచి ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి కలప దుంపలు తీసుకురావడం జరుగుతుంది. పర్యావరణ ప్రభావం చాలా ఎక్కువ భారీ పొగా కాలుష్యం వల్ల స్థానికులు శ్వాస సంబంధిత సమస్యల మరియు పంటలు దెబ్బ తినడం అటవీ సంపద నాశనం కావడం జరుగుతుంది. అటవీ శాఖ చట్టం 1980 ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనలు పర్యావరణ అనుమతులు లేకుండా కొన్ని నడుస్తున్నాయి. కొన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇచ్చినా అనుమతులు ఒక విధంగా ఉంటే వీరు నియమా నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రాత్రంతా పొగతో ఊపిరాడకుండా ఉంటుంది పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుంది. అటవీశాఖ అధికారులు మరియు స్థానిక పోలీసులు ఎమ్మార్వో చేయాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు చాలా సార్లు దీనిపై కంప్లైంట్ చేసిన ఎవరు స్పందించడం లేదని వాపోతున్నారు. అటవీ శాఖ పోలీస్ పర్యావరణ శాఖ వెంటనే దీనిపై రైడ్ చేసి పట్టీలను కూల్చివేయాలని. అక్రమ బొగ్గు రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల ఆరోగ్యం పర్యావరణ రక్షణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది. దీనిపైన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్యమంత్రి దృష్టికి కలెక్టర్ దృష్టికి అదేవిధంగా రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళుతుంది అని తెలియజేస్తున్నాను. గతంలోని బహుజన్ సమాజ్ పార్టీ ఈ విషయంపై ఎన్నోసార్లు అధికారుల కంప్లైంట్ చేయడం జరిగింది. ఇప్పటికీ అధికారులు స్పందించలేదు స్పందించకపోతే,ఉద్యమ రూపంలో సమాధానం చెబుతుందని తెలియజేస్తున్నాం అన్నారు.

## శ్రీరామ నవమికి ఆలయాలు ముస్తాబు



**పెద్దవడుగూరు,మార్చి26.అక్షర టైమ్స్:** శ్రీరామ నవమి వేడుకలకు ఆలయాలు ముస్తాబ య్యాయి. శుక్రవారం సీతారామల కల్యాణ మహోత్సవానికి ఆలయాల వద్ద నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. సీతారాముల కల్యాణం మండల కేంద్రమైన పెద్దవడుగూరు పేట రామాలయం వీధిలో కన్నుల పండుగ చేయనున్నారు.ఆలయాల వద్ద ఇప్పటికే చలువ పందిళ్లు, విద్యుత్ అలంకరణలు చేశారు. మేడమాకులపల్లి,కోటకొండ, క్రిష్టిపాడు, కాశేపల్లి, గుత్తిఅనంతపురం,పెద్దవడుగూరు తదితర గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలకు ఏర్పాట్లు చేశారు.

## గుంతకల్ సిపిఐ కార్యాలయంలో పార్టీ నిర్మాణ మహాసభ కార్యక్రమం





**గుంతకల్,మార్చ్26.అక్షర టైమ్స్:**-(ప్రతినిధి గుమ్మనూరు హరి) గుంతకల్ సిపిఐ కార్యాలయంలో పార్టీ నిర్మాణ మహాసభ జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ గారు సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోవింద్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి సిపిఐ జిల్లా నాయకులు మహేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని జనరల్ బాడీ సమావేశంలో పార్టీ ని పట్టణం లో మరింత విస్తరింప చేయాలని, రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణ సభలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు మరియు శాఖ కార్యదర్శులు ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. సిపిఐ పట్టణ కార్యదర్శిగా ఎస్ఎండి గౌస్ పట్టణ సహాయ కార్యదర్శులుగా వెంకట్ నాయక్ ,మురళీ కృష్ణ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ నూతన కార్యదర్శి ఎస్ఎండి గౌస్ మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి అంశాలు, పట్టణ అభివృద్ధికి కావలసినటువంటి వసతులు సమకూర్చుటకు పార్టీ నాయకులతో. ప్రజలను కలుపుకొని సమస్యలను పరిష్కరించుకుంటామని పార్టీకి కట్టుబడి పని చేస్తానని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది.

## ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ఎన్.ఆర్.ఐ కళాశాల పైన వెంటనే చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నటువంటి ఎన్.ఆర్.ఐ కళాశాల లైసెన్స్ ను రద్దు చేయాలి
- గుంతకల్ పట్టణంలో విచ్చలవిడిగా అడ్మిషన్లు సేకరిస్తున్న పట్టించుకోని అనంతపురం జిల్లా ఆర్ఐఓ
- పిడిఎస్యూ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ కళాశాల దగ్గర ధర్నా





**గుంతకల్,మార్చ్26.అక్షర టైమ్స్:**-(ప్రతినిధి గుమ్మనూరు హరి) గుంతకల్ పట్టణం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యూ ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణంలోని ఎన్.ఆర్.ఐ కళాశాల దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.డి.ఎస్.యు నియోజకవర్గ కార్యదర్శి వి. వినోద్ మాట్లాడుతూ గుంతకల్ పట్టణంలోనే ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నటువంటి ఎన్.ఆర్.ఐ కళాశాల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని. అదేవిధంగా 2026-2027 అకాడమిక్ ఇయర్ ప్రారంభం కాకముందే ఎన్.ఆర్.ఐ కళాశాల యాజమాన్యం పాంప్లెట్లు పట్టుకుంటూ గడపగడప గ్రామీణ ప్రాంతాల్లో అడ్మిషన్లు సేకరిస్తా ఉన్నారు. ఇంత విచ్చలవిడిగా అడ్మిషన్లు సేకరిస్తూన అనంతపురం జిల్లా ఆర్.ఐ.ఓ దున్నపోతు మీద వాన కురిసినట్టు వవ్యరిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నటువంటి ఎన్.ఆర్.ఐ కళాశాల యొక్క లైసెన్స్ ను రద్దుచేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు గా డిమాండ్ చేస్తున్నాం.లేనిపక్షంలో నా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు పట్టణ నాయకులు సాయి, ప్రభాస్, అరవింద్, మనోజ్,ప్రదీప్, రహ్మాన్, హర్ష తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# నిర్జలీకరణ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..

# వెంటనే ఈ అలవాట్లకు గుడ్ బై చెప్పండి..






చాలా సార్లు మనం తినే ఆహారం పట్ల శ్రద్ధ చూపము. దీనివల్ల శరీరం నిర్జలీకరణ సమస్య బారిన పడుతుంది. ఈ సమయంలో తలతిరుగడం, బలహీనత వంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ఇది ఎక్కువగా శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు జరుగుతుంది. కనుక శరీరంలో నిర్జలీకరణ సమస్య రాకుండా ఉండటానికి పొరపాటున కూడా కొన్ని రకాల ఆహార పదార్థాలను తినొద్దు. ఎందకంటే కొన్నిరకాల ఆహార పదార్థాలను ఎందుకు తినొద్దో తెలుసుకుందాం. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ క్రైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ క్రైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది.

వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది.

వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది. చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది.



కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి. బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి.

# వాడ వాడలా పార్టీ జెండా ఎగరాలి

- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు
- పార్టీ ఆవిర్భావ దినోత్సవం, కమిటీల ఏర్పాటుపై సమావేశం
- పీ4 అమలు ఏడాది వేడుకపై అధికారులతో సమీక్ష
- పీ4 కార్యక్రమం మరింత ముందుకు తీసుకెళ్లాలన్న ఎమ్మెల్యే సునీత




**అనంతపురం,మార్చి26.అక్షర టైమ్స్:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున పార్టీ జెండా వాడ వాడనా ఎగరాలని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ నెల 29న ఆవిర్భావ దినోత్సవం రోజున ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న దానిపై చర్చించారు. గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ కేంద్రం వరకు ప్రతి చోట పార్టీ జెండా ఎగురవేయాలన్నారు. ఇందులో పార్టీ సానుభూతిపరుల దగ్గర నుంచి ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు హాజరుకావాలన్నారు. ముఖ్య నాయకుల ఇళ్ల పై జెండా ఎగురవేయాలని సూచించారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ కు నివాళితో పాటు ఇతర కార్యక్రమాలపై సూచనలు చేశారు. నియోజకవర్గంలో ఇంకా పెండింగ్ లో ఉన్న కమిటీల ఏర్పాటుపై కూడా చర్చించారు. నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలను పూర్తి చేయాలని.. ఇందులో పార్టీ కోసం పని చేసిన వారికి, భవిష్యత్ లో చురుగ్గా పని చేసే వారికి అవకాశం ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లోను చురుకైన బీఎల్ఏ లను నియమించాలన్నారు. పార్టీ ఏ పిలుపునిచ్చినా.. గ్రామ స్థాయి నుంచి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించేలా ఉండాలన్నారు. మరోవైపు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

**- పీ4 అమలు ఏడాది వేడుకపై అధికారులతో సమీక్ష**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4-జీరో పావర్టీ కార్యక్రమం అమలు ఏడాది పూర్తైన సందర్భంగా ఎమ్మెల్యే సునీత సమీక్ష నిర్వహించారు. తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి రామ్మోహన్, రాప్తాడు ఎంపీడీఓ విజయలక్ష్మి పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047, ౹ా4 -- జీరో పావర్టీ కార్యక్రమం అమలై ఏడాది పూరైన సందర్భంగా మార్చి 31న ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శులు, బంగారు కుటుంబాలు భాగస్వామ్యులు కావాలన్నారు. వారితో పరస్పర చర్చలు నిర్వహించి.. ఇంకా ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్నదానిపై చర్చించాల్సి ఉంటుందన్నారు. అలాగే మార్గదర్శులకు సత్కార కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. భవిష్యత్ లో ఈ కార్యక్రమంలో మరి కొంత మంది మార్గదర్శులను భాగస్వామ్యం చేసేలా అధికారులు చొరవ చూపాలన్నారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తెలిపారు.

# వాలీబాల్ కెప్టెన్ కు సన్మానం




**పెద్దవడుగూరు,మార్చి26.అక్షర టైమ్స్:** మండల కేంద్రంలోని వీరన్న పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డ్రిల్ మాస్టర్ రమేష్ బాబు ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ టోర్నమెంట్ (వాలీబాల్) లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు కెప్టెన్ గా ఎన్నికై ఈనెల 20 నుండి 25 వరకు ఢిల్లీలో జరిగిన పోటీలలో పాల్గొనడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక గ్రామీణ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాతీయస్థాయిలో జరుగుతున్న వాలీబాల్ పోటీలకు ఎన్నిక కావడం మన రాష్ట్ర వాలీబాల్ జట్టుకు కెప్టెన్ అవ్వడం చాలా ఆనందదాయకమని అన్నారు కెప్టెన్ రమేష్ బాబు వీరన్న పల్లె పాఠశాలలో పనిచేస్తూ ఉండడం మన పాఠశాల చేసుకున్న అదృష్టమని పేర్కొన్నారు రమేష్ బాబుకు తన చిన్నతనం నుంచి ఆటలపై ప్రత్యేక అభిమానం అని వాలీబాల్ క్రికెట్ అంటే చాలా ఇష్టమని అందువల్ల ఆటలలో మంచి నైపుణ్యం సంపాదించాడని తెలియజేశారు తన విద్యాబాలసమంతా కూడా సింగనమల నియోజకవర్గం లోని నార్పల ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యాభ్యాసం అభ్యసించి పాట శాల స్థాయి నుంచి మండల జిల్లా రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని పాఠశాలకు విజయాలు అందించారని అన్నారు ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ చదివే రోజుల్లో 1999 నుండి 2024 వరకు జరిగిన విశ్వవిద్యాలయ వాలీబాల్ పోటీలలో నాలుగు సార్లు జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించడం జరిగిందని అన్నారు ఎస్.కె యూనివర్సిటీలో చదివే రోజులలో అంతరాష్ట్ర విశ్వవిద్యాలయ పోటీలలో హ్యాండ్ బాల్ మరియు వాలీబాల్ జట్టుకుని కెప్టెన్ గా వ్యవహరించడం జరిగిందని అన్నారు అలాగే 2023 వ సంవత్సరంలో హైదరాబాదులో జరిగిన జాతీయ క్రీడల వాలీబాల్ పోటీలకు రెఫరీ గాను 23వ సంవత్సరం ఆఫ్రో ఏసియన్ వాలీబాల్ పోటీలకు 2006 వ సంవత్సరంలో హైదరాబాదులో జరిగిన ప్రపంచం మిలిటరీ వాలీబాల్ గేమ్స్ లో రిఫరీగాను వ్యవహరించడం జరిగిందని అన్నారు అలాగే 2006 సంవత్సరం నుంచి వ్యాయామ ఉపాధ్యాయునిగా తన విధులు నిర్వహిస్తూ అనేకమంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేటట్లు విద్యార్థులకు తోడ్పాటు ఇవ్వడం జరిగిందని అన్నారు అలాగే 2022 నుంచి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ వాలీబాల్ లో జాతీయస్థాయిలో పూణె చెన్నై ఢిల్లీలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ టీంకు కెప్టెన్గా వ్యవహరించడం జరిగిందని అన్నారు అలాగే ఎంతోమంది క్రీడాకారులను జాతీయస్థాయిలో పాల్గొనే విధంగా శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు అలాంటి క్రీడాకారుడు మన మండలంలో ఉండటం అందరికీ ఆనంద కాయమని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కొనియాడుతూ రమేష్ బాబును పాఠశాల తరఫున సత్కరించారు



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పిద్దాం

**పెద్దవడుగూరు,మార్చి26.అక్షర టైమ్స్:** ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తు కోసం మన ఊరిలోనే బాటలు వేద్దామని మండల విద్యాశాఖ అధికారులు రాముడు గురు ప్రసాద్ అన్నారు గురువారం మండల కేంద్రమైన పెద్ద వడుగూరు లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు రాముడు, గురుప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు పిల్లల భవిష్యత్తుకు పునాది వేస్తాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో నే చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ప్రమాణాలు అందించడం జరుగుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి విద్యార్థుల సంఖ్య పెంచాలని, ప్రభుత్వ బడుల్లో ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలుచేపడుతుందన్నారు. ప్రభుత్వ బడుల్లో పిల్లల్ని చదివిద్దాం, నైతిక, రాజ్యాంగ విలువలను, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలంటే ప్రభుత్వ బడులే మంచిదని తల్లిదండ్రులు గుర్తించాలని కోరారు.

## గుంతకల్ పట్టణంలో ఏప్రిల్18,19వ తేదీ జరగబోయే ఏఐటీయూసీ అనంతపురం జిల్లా 12వ మహాసభలకు

- ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ని ఆహ్వానించిన సంఘం సభ్యులు



**గుంతకల్,మార్చ్26.అక్షర టైమ్స్:**-(ప్రతినిధి గుమ్మనూరు హరి) అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణంలో ఏప్రిల్18,19వ తేదీ జరగబోయే ఏఐటీయూసీ అనంతపురం జిల్లా 12వ మహాసభలకు ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ని సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సభల విజయవంతానికి తమ సహకారం అందిస్తానని గుమ్మనూరు నారాయణస్వామి హామీ ఇచ్చారు. కార్మికుల హక్కుల సాధనలో ఏఐటీయూసీ చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ, ఈ మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్డిటి ఎఫ్.సి.ఆర్.ఎ లైసెన్స్ రెన్యువల్ పై హర్షం




**పెద్దవడుగూరు,మార్చి26.అక్షర టైమ్స్:** కరువుప్రాంతమైన ఉమ్మడి అనంతరం జిల్లా ప్రాంతంలో బడుగు బలహీన వర్గాల కోసం స్థాపింపబడిన ఆర్ డి టి సంస్థ లావా దేవీలు ఎఫ్ సీ ఆర్ ఎ నిలిపివేయడంతో ఈ ప్రాంత ప్రజలు అనె "కఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఐటీ మంత్రినారా లోకేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి చొరవతో లైసెన్స్ రెన్యువల్ పునరుద్ధరణ కావడంతో మండల తెదేపా నాయకులు, ఆర్ డి టి సంఘం సభ్యులు హర్షం చేస్తూ గురువారం మండల కేంద్రమైన పెద్దవడుగూరు టిడిపి నాయకులు అవులాంపల్లి కేశవరెడ్డి,బాలిరెడ్డి,నారయణస్వామి హరికృష్ణారావు, నాగేశ్వర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, చిరంజీవి నగేష్, ప్రసాద్ యాదవ్, వీరన్నపల్లి రంగప్ప ఎమ్మార్పీఎస్ కత్తుల కొండయ్య,కంత్రి, పెద్దపప్పూరు ఆదినారాయణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువగళం పాద యాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం, మంత్రి నారా లోకేశ్ ఆర్డిటి ఎఫ్ సీ ఆర్ ఏ లైసెన్స్ రెన్యువల్ అయ్యిందని మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి, ప్రత్యేక చొరవ వలనే పరిష్కా రమైందన్నారు. ఆ సంస్థ ఉమ్మడి అనంతపురము జిల్లాలో దాదాపుగా ఐదారు దశాబ్దాలుగా ఎనలేని సేవలను అందిస్తోందని, విద్య, వైద్యం, రైతాంగానికి, మహిళా సంక్షేమం సాధికారిత కొరకు. ఇలా అన్ని రంగాలలో విశేష సేవలను అందించి లక్షల మందికి పైగా సేవలను అందించిం దన్నారు ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ కి, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్ కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రధాన వీధుల్లో సంబరాల ర్యాలీ నిర్వహించారు.

## నేడు శ్రీరామనవమి మహోత్సవ రథయాత్రలో పాల్గొని జయప్రదం చేయండి : జోజోడే కుమార్



**పామిడి,మార్చి26.అక్షర టైమ్స్:** నేడు శ్రీరామనవమి సందర్భంగా జిల్లా కేంద్రమైన అనంతపురం పట్టణంలో ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి శ్రీరామనవిమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నేడు శుక్రవారం రథయాత్ర తోపాటు భారీగా బైకు ర్యాలీ నిర్వహిస్తున్నారని ఆ సమితి జిల్లా సభ్యులు, మండల ఆర్ఎస్ఎస్ నాయకులు జోజోడే కుమార్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసీతారాముల వారి అనుగ్రహమునకు పాత్రులు కాగలరని, అలాగే జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

## శ్రీ లక్ష్మీ విద్యానికేతన్ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు




**రొళ్ళ,మార్చి26.అక్షర టైమ్స్:** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంలో గురువారం ముందస్తుగా శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నామని శ్రీనివాసరావు, గోవిందరావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టాభిరాముడి చిత్రపటానికి విశేష పూజలు నిర్వహించామని వారు అన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు శ్రీరాముని గురించి పిల్లలకు వివరించారు. అదేవిధంగా తీర్థ ప్రసాదం అందజేశామని వారు తెలిపారు. ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బృందం ఎస్ ఐ గౌతమి చేతుల మీద చలివేంద్రం ఏర్పాటు

**రొళ్ళ,మార్చి26.అక్షర టైమ్స్:** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల బృందం గురువారం స్థానిక ఎస్ ఐ గౌతమి చేతుల మీదుగా చలివేంద్రం ఏర్పాటు చేశామని ఉపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ గౌతమి మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి పనుల నిమిత్తం రొళ్ళ మండల కేంద్రానికి వచ్చే ప్రజల కోసం రొళ్ళ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన శుద్ధ నీటి చలివేంద్రాన్ని స్థానిక ఎస్ ఐ గౌతమి గురువారం ప్రారంభించారని ఉపాధ్యాయులు అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు పాఠాలు బోధించడమే కాకుండా, ప్రజా సేవలు కూడా ఉపాధ్యాయులు ముందు ఉన్నటువంటి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను ఎస్ఐ గౌతమి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. యంజర ప్ప, రెడ్డప్ప, మహదేవప్ప, హరికుమార్, చంద్రబాబు, చంద్రమౌళి, సంతోష్,మురళి, కోదండపాణి, మురళి, మాజీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముస్తాబైన దేవాలయం

- పూలు వ్యాపారం సమృద్ధికరం




**పామిడి ,మార్చి 26. అక్షర టైమ్స్:** నేడు శ్రీరామనవమి సందర్భంగా పామిడి మండల వ్యాప్తంగా ఉన్న శ్రీరాములు,ఆంజనేయస్వామి దేవాలయాలు అంగరంగ వైభవంగా ముస్తాబై వెలిగిపోతున్నాయి. అలాగే పూల వ్యాపారం సమృద్ధికరంగా జరిగాయి. శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని గ్రామీణ ప్రాంతాలలో రంగస్థలం పౌరాణిక నాటక ప్రదర్శనములు, భజనలు చెక్కభజనలు పండరి భజనలు హరికథలు దేవుని ఊరేగింపులు పలు సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సమరోత్సాంగా సంబరాలు చేసుకోబోతున్నారు.

## బాలకృష్ణ నటన సేవలే అవార్డుల పండుగ



**హిందూపురం,మార్చి26.అక్షర టైమ్స్:**అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో భాగంగా బాలయ్య బాబు కి ఢిల్లీ లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకోవడం చాలా సంతోషమని తెలుగువారికి గర్వకారణమని బాలయ్య నటన చేస్తున్న సేవలే అవార్డుల పంట పండిస్తున్నదని పార్టీ నాయకులు అభిమానులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సినీ హీరో బాలకృష్ణ అవార్డు అందుకున్న సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయం నందు కేక్ కట్ చేసి అభిమానులకు పరస్పరం తినిపించుకొని సంతోషం వ్యక్తపరచుకున్నారు. టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలయ్య రీల్ లోనే కాదు రియల్ గానే హీరోనని ఎందుకంటే తాను నిజ జీవితంలో త్రిపాత్రాభినయం చేస్తున్నారని గొప్ప నటుడుగా ఎన్నో సందేశంగాషాత్మక చిత్రల ద్వారా ప్రజలకు మంచి సందేశం అందిస్తూ క్యాన్సర్ ఆసుపత్రిలో క్యాన్సర్ రోగులకు సేవలు అందిస్తూ సేవకుడిగా పురం శాసనసభ్యులు హ్యాట్రిక్ సాధిస్తూ సేవలందిస్తు ప్రజానాయకుడుగా ప్రజల అభిమానం పొందుతున్న బాలయ్య బాబు గారికి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు రావడం ఆనందదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు తెలుగుదేశం పార్టీ నాయకులు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.